కర్నూలు | నంద్యాల వార్త
23 డిసెంబర్ , 2023 శనివారం పేజీలు 4

# యువతను నట్టేట ముంచేసిన వైకాపా ప్రభుత్వం - మాజీ ఎమ్మెల్యే బీసీ

- టంగుటూరు,పాతపాడు,మదాసుపల్లె,సాదుకొట్టం గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

**బనగానపల్లెరూరల్, డిసెంబర్22, ప్రభాతవార్త:**
ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నిరుద్యోగంతో యువత భవిష్యత్తును నట్టేట ముంచేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం బనగానపల్లె మండలంలోని పాతపాడు, మాదాసుపల్లె, సాదుకొట్టం, టంగుటూరు గ్రామాల్లో టీడీపీ నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రజావేదిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటేనే ఈ వైకాపా ప్రభుత్వం వల్ల భయపడుతున్నాయన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌ని చంద్రబాబు పరిశ్రమల ఆంధ్రప్రదేశ్‌గా ధృఢసంకల్పంతో తీర్చిదిద్దితే ఈ వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని నాలుగున్నర సంవత్సరాల్లోనే నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దిన ఘనత ఈ సైకో జగన్‌రెడ్డికే దక్కిందని బీసీ ఎద్దేవా చేశారు. తేదేపా అధికారంలోకి రాగానే ఈ ఆరు గ్యారెంటీల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల ఆదాయం చేకూరుతుందని తెలిపారు. అదే విధంగా టంగుటూరు గ్రామ పంచాయతీలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2014-19 వరకు తేదేపా ప్రభుత్వ హయాంలో రూ.471లక్షలతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. రూ.213లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపానాయకులు



బెడదల మహేశ్వరరెడ్డి,సంగు శంకేశ్వరరెడ్డి,ఉప్పరి నారాయణ, భూషన్న, బాలనాయుడు, నారాయణరెడ్డి,జనసేన నాయకులు షేక్షావలి, భాస్కర్, సురేష్, గుర్రప్ప,ప్రసాద్,శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయం మొదలైంది..!

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



**ఆదోని,డిసెంబరు 22,ప్రభాతవార్త**
తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర ముగింపు సభ వేదుకకు 5లక్షల మందికి పైగా జనసం దోహం హాజరై కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఈసభలో టిడిపి అధినేత చంద్ర బాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ,నారా లోకేష్‌లను ఒకే వేదికపై చూసిన తర్వాత వైకాపాలో ఓటమి భయం మొదలైందని తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్ర బాబు నాయుడు చెప్పినట్లుగా టిడిపి,జనసేన పొత్తు చారిత్రాత్మకమని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఇది చాలా అవసరమన్నారు. ఈ పొత్తు ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసమేనన్నారు. జగన్‌రెడ్డి అక్రమాలకు,అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరు ముందుకొస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందన్నారు. 2024లో రాష్ట్రంలో మార్పు అత్యవసరమని ఆ మార్పు కోసమే టిడిపి,జనసేన పొత్తు అని రాష్ట్రమంతా ఇప్పుడు గట్టిగా హలో ఏపి బైబై వైసిపి అనాలన్నారు.

# దుష్టశక్తి చంద్రబాబు..పారిపోయే పవన్‌కాళ్యాణ్‌లు.. ప్రజలకు అవసరమా..!

- రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సుకోరకు సిఎం ఉన్నారు- మంత్రి
- సామాజిక న్యాయం జగన్ హయంలో జరిగింది- ఎంపి





**రాష్ట్రంలోని ప్రజలుకు వైసిపి ప్రభుత్వంలో అందరికి సమాన్వయంతో పథకాలతో వారి హృదయాలల్లో నిలిచిపోయిందని.. దుష్ట శక్తి చంద్రబాబు, పారిపోయే పవన్‌కాళ్యాణ్‌లు రాష్టనికి అవసరమా అని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున అన్నారు.**



• వివరాలు 2లో

**ఎమ్మిగనూరు,డిసెంబర్22 ప్రభాతవార్త:**
సామాజిక సాధికార యాత్రలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ రోడ్డులో నిర్వహించిన యాత్రను స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చేన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షులు బీవై రామయ్య,ఎంపిలు గురుమూర్తి, సంజీవ్‌కూమార్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ గత 20 రోజుల నుండి రాష్ట్రంలో జరుగుతున్న బస్సు యాత్రకు ప్రజలు భారిగా పాల్గోంటున్నారని సిఎం నేతృత్వంతో సామాజిక విప్లవం కదలిదని పేదవారి స్థితిగతులు పెరగడానికి విద్య వైద్యం కోసం కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టిన వ్యక్తి ఎవరు అంటే ఒక్క సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరు చోప్పుకోవాలన్నారు. విద్య,వైద్యం ద్వారా వేల కోట్లు అవినితికి పాల్పడిన ప్రభుత్వం ఎవరు అంటే టిడిపి అని చెప్పుకోవాలని ఒకప్పుడు వైద్యం కోసం ఆస్తులు అమ్ముకోనేవారు ఇప్పుడు ఆరోగ్యశ్రీ నుండి ఎంతో మందికి వారి ఇంటి వద్దకు వైద్యంను అందించిన ఘనత సిఎంకు దక్కుతుందన్నారు. మహిళలు అన్నిరంగాలో..

## సబ్ కలెక్టర్‌ను కలిసిన.. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే



**ఆదోని రూరల్,డిసెంబరు 22,ప్రభాతవార్త**
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతన సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను పుష్పగుచ్ఛం అందచేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే ఆర్డీఓ నాగేంద్ర సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. వారి వెంట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శశిర దీప్తి,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి,ఆర్టీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

**పత్తికొండ,డిసెంబర్22,ప్రభాతవార్త:**
పత్తికొండ పట్టణంలోని శాంతి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు గణిత శాస్త్రజ్ఞుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ గణితశాస్త్రవేత్త, గణిత మేధావి రామానుజన్ స్వల్పకాలమే జీవించిన గణితంలో ఇండియాకు మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అవినీతి చక్రవర్తి ఎంఈఓపై విచారణకు ఉన్నతాధికారుల ఆదేశం

- విచారణ బాధ్యతలు డిప్యూటీ డిఈఓకు
- రూ.10 లక్షలు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు
- జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు
- సస్పెండ్ చేయాలంటున్న విధ్యార్థుల తల్లిదండ్రులు




**మంత్రాలయం,డిసెంబర్ 22,ప్రభాతవార్త:**
మంత్రాలయం మండలంలో అవినీతి చక్రవర్తిగా పేరుగాంచిన ఎంఈఓ మొయినుద్దీన్‌పై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. నాడు-నేడు పనులు,జగనన్న విద్యాకానుక, టిఏఆర్ఎల్ తదితర పనులలో రూ.లక్షలాది కాజేసినట్లు ఈ అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య ఎంఈఓ మొయినుద్దీన్‌పై విచారణ చేయాలని జిల్లా అధికారులకుఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేసి నివేదిక తయారు చేయాలని ఆదోని డిప్యూటీ డిఈఓను ఆదేశించారు. ప్రస్తుతం ఈ విషయాలపై ఎంఈఓపై విచారణ జరుగుతున్నట్లు సమాచారం. అయితే ఈ అధికారి అవినీతికి అంతులేదని విధ్యార్థుల తల్లిదండ్రులు,సాటి ఉపాధ్యాయులే ఆరోపిస్తున్నట్లు తెలిసింది. ఏపని చేయాలన్నా ఒకరేటు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మొదటి విడత నాడు-నేడు పనుల్లో అధికంగా అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది. మొదటి విడతలో సుమారు 19 పాఠశాలల్లో నాడు-నేడు పనులు జరిగాయి. మాధవరం, టి.నారాయణపురం,సుంకేశ్వరి తదితర 19 పాఠశాలల హెచ్‌ఎంలతో ఎంఈఓ లాగిన్‌లో మీ పనులు సంతృప్తికరంగా పూర్తి అయినట్లు నమోదు చేయాలంటే ఒక్కో హెచ్‌ఎంవద్ద నుండి అక్రమంగా రూ.40,000 వసూలు చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అలా 19 పాఠశాలల హెచ్‌ఎంల వద్దనుండి సుమారు రూ.7 లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ఉపాధ్యాయులు ట్రాన్స్‌ఫర్ కావాలంటే ఎల్‌పిసి(లాస్ట్ పే సర్టిఫికేట్)ఎంఈఓ వద్దనుండి పొందాల్సి ఉంటుంది. ఈ సర్టిఫికేట్ ఇవ్వడానికి 40 మంది ఉపాధ్యాయుల వద్దనుండి సుమారు రూ.లక్ష అన్యాయంగా వసూలు చేశారు. సర్వీస్ రికార్డు ఇవ్వాలన్నా,ఎంట్రీ చేయాలన్నా ప్రతిపనికి ఓ ధర నిర్ణయించి ఉపాధ్యాయుల వద్దనుండి ముక్కుపిండి మరీ వసూలు చేసినట్లు ఉపాధ్యాయులు ఆరోపించారు. అదేవిధంగా ట్రాయ్ కిట్ల సొమ్ము,సిఆర్‌పిలకు ఇవ్వాల్సిన జివికె కిట్ల సొమ్ము సూమారు రూ.3 లక్షలు కాజేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ అధికారిపై విచారణ జరుగుతుండడంతో మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించుకొని ఉపాధ్యాయుల ఇంటివద్దకు వెళ్ళి ఉపాధ్యాయులకు డబ్బులు ఇస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ అధికారిపై విచారణాధికారిగా సొంత డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించడం పట్ల ప్రభుత్వం అధికారిపై చర్యలు తీసుకునే అవకాశాలు తక్కువని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. విచారణతాధికారిగా ఇతర డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించాల్సి ఉండగా సొంత డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించడం ఎంఈఓను అవినీతి చర్యల నుండి తప్పించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఎంఈఓ మొయినుద్దీన్‌ను ప్రభాతవార్త వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు. గతంలో ఎమ్మిగనూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో కూడా ఈ అధికారిపై అనేక రకాల అవినీతి ఆరోపణలు వచ్చినట్లు తెలిసింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధవహించి ఈ అధికారి అవినీతిపై లోతుగావిచారణ జరిపి విధుల నుండి సస్పెండ్ చేయాలని విధ్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జీవన వీచికలు.. భగవద్గీత శ్లోకాలు..!

- సుగంధ భరితాలు.. గీతా వచనాలు..
- జీవనయోగం.. గీతాసారం.. సంపూర్ణ జీవన వికాసం భగవద్గీత..
- గీతా శ్లోకం.. మనిషికి తొలగిస్తుంది శోకం..
- నేడు భగవద్గీత జయంతి..



**"సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం ప్రజ: అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచ:"**

**'సర్వ ధర్మాల యందు ఆసక్తిని, వాటి వలన ఆందోళనలను త్యజించి ఎవరు నన్నే (శ్రీకృష్ణుడిని) శరణు పొందుతారో అటువంటి వారిని నేను (శ్రీకృష్ణుడు) సమస్త పాపాల నుండి విముక్తుల్ని చేస్తాను'.. అని మోక్షసన్యాస యోగంలో శ్రీకృష్ణుడు తెలిపాడు.. అది భగవంతుడు భక్తులకు ఇచ్చి హామీ..**

భగవద్గీత.. అది వేదాంతం.. జీవిత అంతంలో చదవాల్సిన గ్రంథం.. ఇదీ అధునికతరం భావన.. కానీ మన జీవన గీతం రాగయుక్తంగా ఉండాలంటే. జీవన పయనం సుమధురంగా సాగాలంటే. జీవన వీచికలు సుగంధ భరితాలు కావాలంటే.. భగవద్గీత జీవిత అంతంలో కాదు, జీవితాంతమూ చదివి, ఆచరించాల్సిన జీవన వికాస గ్రంథం.. ఇది తెలుసుకుంటే వికసిత వ్యక్తిత్వం తథ్యం! పరిపూర్ణత సాధించడం సులభం.. భవద్గీత సంపూర్ణ జీవన వికాస గ్రంథం జీవితంలో ఆహార విహారాల నుండి ఆధ్యాత్మిక పురోగతి వరకు అన్ని అంశాలనూ క్షుణ్ణంగా వివరించిన గ్రంథం.. మనం ఏమి తినాలి.. ఎంత తినాలి.. ఎలా మాట్లాడాలి..మనస్సును ఎలా నియంత్రించాలి.. అపజయాలను ఎలా ఎదుర్కోవాలి.. స్వధర్మాన్ని




ఎలా నిర్వర్తించాలి.. ఒత్తిడి లేకుండా కర్మలను ఎలా ఆచరించాలి.. అసంఘత్వాన్ని ఎలా అలవరచుకోవాలి.. ఇలా ప్రపంచంలో ఉంటూనే, అన్ని కార్యకలాపాలు నిర్వహిస్తూనే మన నిత్యజీవనాన్ని ఎలా యోగంగా మలచుకోవాలో తెలియజేసే మహోన్నత అనుష్టాన గ్రంథరాజసం భగవద్గీత..

2లో

# ఉపాధి పనుల అక్రమాలపై పిడి ఆగ్రహం..!

- బహిరంగ విచారణలో అక్రమాలు బట్టబయలు
- ఒకే పనికి రెండుసార్లు బిల్లులు
- హెచ్.మురవణిలో వెలుగు చూసిన వైనం
- రూ.3.98 లక్షలు రికవరీకి ఆదేశాలు

**పెద్దకడబూరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త:**
పెద్దకడబూరు మండలంలో 2022-23 సం.లో దాదాపు రూ.7,65,41,180లతో చేపట్టిన ఉపాధి పనులపైశుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో సామాజిక తనిఖీ చేపట్టారు. పంచాయతీల వారిగా జరిగిన పనులపై డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి,అడిషనల్ పిడి మాధవీలత,డివిఓ భాస్కర్,ఏపిడి లోకేశ్వర్,ఎంపిడిఓ ప్రభాకర్ ఆధ్వర్యంలో బహిరంగ విచారణ చేపట్టారు. గత పదిరోజులుగా ఎస్ఆర్‌పి తిరుమలేష్ 7మంది డిఆర్‌పిలు చేపట్టిన క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి పనులపై వివరాలు సేకరించారు. సామాజిక తనిఖీలో ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలను జిల్లా అధికారుల ముందు చదివి వినిపించారు. హెచ్.మరవణి గ్రామ సమీపంలో కంబదహాలు ఎఫ్‌ఏ ఉపాధి పనులు చేయించి రూ.1.5 లక్షలు బిల్లు చేయగా అదే పనులను మరోసారి హెచ్.మురవణి ఎఫ్‌ఏ పనులను చేయించినట్లు చేసిన పనులకే మరోసారి బిల్లులు చేయించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని పిడి దృష్టికి తెలిపారు. దీంతో ఆగ్రహించిన పిడి ఇలాఎలా చేస్తారని ఏపిఓ రామన్నపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఎఫ్‌ఏలపై చర్యలకు ఆదేశించారు. తక్షణమే సుమారు రూ.1.65 లక్షలు నిధులను రాకవరీ చేయించాలన్నారు. బనలదొడ్డి రూ.1867, దొడ్డిమేకల, రూ.632, హనుమాపురం ,రూ.1706, జాలవాడి రూ.272,కల్లుకుంట రూ.2777, కంబదహాలు రూ.3721, కంబళదిన్నె రూ.1234, ముచ్చగిరి రూ.2448,మేకడోణ రూ.794, పీకలబెట్ట రూ.21,447,తారాపురం రూ.1423 చొప్పున మొత్తం రూ.3,26,080 రికవరీకి ఆదేశించారు. వీటితో పాటుజ రిమానా కింద గవిగట్టు రూ.9000 ,హెచ్.మురవణి రూ.7000, జాలవాడి రూ.1000, కంబదహాలు రూ.1000,కంబళదిన్నె, రూ.4000,ముచ్చగిరి రూ.1000, నౌలేకల్ రూ.7000,పెద్దకడబూరు రూ.1000, పీకలబెట్ట రూ.13,000, తారాపురం, రూ.4000 చొప్పున మొత్తం రూ.48,000 జరిమానా



విధించారు. భవిష్యత్‌లో ఉపాధి పనులను పగడ్బందీగా చేపట్టి కూలీలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో విధులు నుండి తొలగిస్తామని పిడి హెచ్చరించారు.

## తెలుగు దేశం రెండుగా.. చీలనుందా..!?

: నంద్యాల తెలుగు దేశంలో ఆదివారం ఏమి జరుగ బోతుంది?
: ఇద్దరి మద్యన కార్యకర్తల పరిస్థితి ఏమిటో?
: అందరిలో అదివారం టెక్షన్..!?
: ఆదివారము ఏమి జరుగనుందో..?

**రాష్ట్రంలో రెండు మూడు నెలల్లో సాదారణ ఎన్నికలు జరుగ బోతుండగా నంద్యాల తెలుగు దేశం పార్టిలో రగులుతున్న కాట్నములా తయారు అయింది. అక్కడ తెలుగు దేశం పార్టి రెండుగా చీలనుందా అంటే అవును అనే సమాదానాలు వస్తున్నాయి. దీనికి అదివారము ముహూర్తగా నిర్ణయించినట్లు సమాచారము. పూర్తి వివరాలోకి వెళ్లితే**





2లో

**నంద్యాల, డిశంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లా కేంద్రమైన నంద్యాలలో నిన్నటి వరకు తెలుగు దేశం పార్టి ఇంచార్జిగా భూమా బ్రహ్మానందరెడ్డి కొనసాగారు. అయితే ఇటీవల అపార్టి మాజీ మంత్రి యంయండి ఫరూక్‌ను ఇంచార్జ్‌గా నియమించింది. దీనితో భూమా ఒక్క సారిగా షాక్ అయ్యారు.

## వృద్ధురాలు దారుణ హత్య..!

**నంద్యాల క్రైం, డిసెంబరు 22, ప్రభాతవార్తః**
నంద్యాల పట్టణం ఎన్‌జిఓ కాలనీకి చెందిన ఇండ్ల రంజితీగ గ్లాడియా (62) అనే వృద్ధ ఒంటరి అతివిక్షణంగా దారుణంగా చంపి హత్యగావించబడ్డారు. అటు తరువాత ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. మృతురాలి భర్త సుధాకర్ దూరదర్శన్‌లో పనిచేస్తు మృతిచెందారు. ప్రస్తుతం ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంది. గుర్తుతెలియని వ్యక్తులు ఈదారుణానికి ఒడగట్టారు. బంధువులా, దొంగలా హత్యచేశారా అనే అనుమాన కోణంలో పోలీస్ విచారణ తేలనుంది. సంఘటన తెలిసిన సిఐ ప్రభాకర్‌రెడ్డి ఘటనస్థలాన్ని పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పథకాలు అన్ని.. కేంద్రానివే..!

: మూడు రాజధానులపై స్పష్టత ఏది ?
: దేశానికి మోడీ రక్షణ కవచం
: మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాయం..
: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర.



**కర్నూలు విద్య, డిసెంబరు 22, ప్రభాతవార్తః**
రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అన్ని కేంద్రానివే, వైసిపి తన ముద్ర వేసుకొని చలామణి అవుతుంది. ఇంతవరకు జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానిపై స్పష్టత ఇవ్వకుండా ప్రజలని ప్రలోభపెడుతున్నారు. దేశానికి నరేంద్ర మోడీ రక్షణ కవచంగా ఉంటున్నారని ప్రజలు విశ్వసిస్తున్నారు మూడోసారి నరేంద్ర మోడీని అన్ని రాష్ట్రాల ప్రజలు ప్రధానిగా కావాలని బలంగా కోరుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర అన్నారు. కర్నూల నగరంలో 46 వ వార్డు లోని తన కార్యాలయంలో విలకరుల సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలని ఉచిత పథకాల పేరిట మోసం చేస్తున్నారు, ఏకపక్ష నిర్ణయాలతో ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని చీకటి లోకి నెట్టారు, మూడు రాజధాని ఎట్టి పరిస్థితుల్లో సాధ్యం కాదు అని నగరూరు రాఘవేంద్ర విమర్శించారు, రాష్ట్రంలో ఎలాంటి ఇండస్ట్రీలు ఏర్పాటు చేయలేకపో యారు, దీనితో యువత ఉపాధి నోచుకోవడం లేదని అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న పరిశ్రమలు నగరానికి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు . సచివాలయం వ్యవస్థతో ప్రజలకు ఏలాంటి ప్రయోజనం కలగడం లేదు .ప్రధాని నరేంద్ర మోడీ విధానమైన పాలనతో దేశం మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా అత్యాధునిక రహదారులు, రైల్వే రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేసి రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వచ్చే లోక్ సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ విజయ దంక మోగించి భారత ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ పదవి బాధ్యతలు చేపడతారని నగరూరు రాఘవేంద్ర ధీమా వ్యక్తం చేశారు.

# చంద్రబాబు..పారిపోయే పవన్‌కాళ్యాణ్‌లు.. ప్రజలకు అవసరమా..!

(మొదటి పేజీ తరువాయి ) : ఉండాలిని వారికి రుణాలు అందించారని ఎస్సి,ఎస్టీ బిసిలు బాబు హయంలో దళితుల మీద దాడులు బిసిలంటే బ్యాక్ క్యాస్ట్‌గా చూసేవారన్నారు. బ్యాక్‌బోన్ చంద్రబాబు వల్ల మెమంతా వెనకబడి ఉన్నామని జగన్ హాయంలో మెమంతా ఎంతో ఎదుగుతున్నామని అన్నారు. అంబెద్కర్ ఆశించిన సామాజిక న్యాయం జగన్ హయంలో జరుగుతుందని కావునా రాష్ట్రంలో బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల ప్రజలు వైసీపి పార్టీకి అండగా నిలవాలని రాబోయే సమరంలో అఖండా మెజార్టీతో వైసీపి జెండా ఎగరాలని తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి సమస్యలపట్ల సిఎం సానుకూలంగా స్పందిస్తారని తెలిపారు. సామాజిక యాత్ర విజయవంతముకు సహకరించిన ప్రజలకు సినియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మెహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపి గోరంట్ల మాదవ్, గ్రంధాలయ చైర్మన్ సూబాష్‌చంద్రబోస్, లింగాయాత్ కార్పోరేషన్ చైర్మన్ వై రుద్రగౌడ్, మునిసిపల్ చెర్మన్ రఘు, వైస్‌చైర్మన్ డి నజీర్‌హ్మాద్ తదితర వైసీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు దేశం రెండుగా.. చీలనుందా..!?

(మొదటి పేజీ తరువాయి ) : నాలుగునర్ర సంవత్సరాలుగా పార్టిని నంద్యాలలో బ్రతికిస్తు కార్యకర్తలు చేయి య్ జారీ పోకుండా కాపాడుకుంటు వచ్చారు. అలాగే కేసులు లాంటివి లెక్క చేయ్యకుండా పార్టిని భూమా నడిపించారు. అయితే ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా రాకీయాలు చాలా రసవత్తముగా మారాయి. తెలుగు దేశం పార్టి అద్యక్షులు నారాచంద్రబాబు నాయుడును ఎసిబి నంద్యాలల్లో అరెస్టు చేసింది.దీనితో అయన ఏకంగా 56రోజుల పాటు కారాగారములో ఉన్నాడు. అయితే అసమయంలో ఇక్కడి తెలుగు దేశం నాయకుల సరిగా రీయాక్టు కాలేదనే అపఖ్యాతి కూడా ఉంది.అలాగే నంద్యాలో ముస్లీం మైనార్టి సంఖ్యాబమలు అదికముగా ఉందనే కారణముతో ఫరూక్ ఇంచార్జ్ బాద్యతలు అప్పగించింది భూమాను కలిసి పని చేయాలని అదేశాలు జారీ చేసింది.అందుకుభూమా ససేరా ఒప్పు కోలేదు.దీనితో పార్టినాయకులు పలువురు నాయకులు దౌత్యము రాయబారాలు నడిపారు.చివరకు మాజీ మంత్రి పార్టి స్థానిక ఇంచార్జి ఫరూక్ స్వయంగా వెల్లి అహ్వానించిన కూడా భూమా స్పందించలేదు.అలాగే నంద్యాలలో తెలుగు దేశం పార్టి తరుపున పదవులనపు అనుభవిస్తున్నా వారికి ఫరూక్ పోన్ ద్వారా కబురు పంపిన కూడా భూమాను కాదని ఎవరు అయన పోన్ లిప్టు చేయలేదని వాదనలు ఉన్నాయి.ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న నాయకుడికి కాదని ఇతర వ్యక్తులకు ఎలా టికెట్టు ఇస్తారంటు కార్యకర్తలు బీస్మించి కూర్చోన్నట్లు సమాచారము.అవసరమైనతో స్వతంత్ర అభ్యర్థిగా 2024లోరంగా ఉంటామని బహిరంగము చెబుతున్నారు. అందులో దానికి అదివారముఎ మూహూర్తం నిర్ణయించినట్లు సమాచారము ఫరూక్, భూమా వర్గీలు కవ్వింపులకు సిద్దము అవుతునట్లు సమాచారము. అందులో బాగంగా ఫరూక్ కొత్తం ఇంచారి జ్లను నియిమించుకోవడనానిఒక సిద్దము అయినట్లు తెలుస్తోంది.పార్టి పదవుల్లో ఉన్నభూమా వర్గీలు దారిలోకి రాక పోతే వారిని పక్కన పెట్టే సాహసము ఫరూక్ వర్గం చేయనుందనే వాదనలు ఉన్నాయి.భూమా లక్ష్యంగా టిడిపిలో ఒక వర్గం పావులు కదుపుతున్నట్లు సమాచారము.పార్టిలో భూమా వ్యతిరేఖవర్గంమంతా ఒక తాటిమీదికి వస్తున్నారనే వాదనలు ఉన్నాయి.ముఖ్యంగా మున్సుపల్ ఫ్లోర్‌లీదరు మాబు వలికి ఫరూక్ వర్గం షాక్ ఇవ్వనున ్నట్లు సమాచారము.అ వార్డులో వలికి ప్రత్యామ్నాయ వర్గాన్ని ఫరూక్ ప్రోత్స హిస్తునట్లు తెలిస్తోంది.అందుకు టిడిపి వర్గాలు అవుననే సమాదనము వినివస్తున్నాయి.ఇప్పటికే టిడిపి ముఖ్యనేతను కలిసిన ప్రస్తుత పరిస్థితిని వివరించినట్టు తెలుస్తోంది.నంద్యాల నియోజక వర్గంలో 10క్లస్టర్లలో భూమా వర్గానికి చెందిన 5గురు క్లస్టర్ల స్థానాల్లో మార్పుకు ఫరూక్ వర్గము అడుగులు వేస్తున్నారని తెలిసింది.ముఖ్యంగ గోస్పాడుపై ప్రత్యేక దృష్టిని ఫరూక్ పెట్టారనే వాదనలు ఉన్నాయి. దీనితో టిడిపిలో ఇంచార్జి.మార్పులు చిచ్చు రేపుతున్నాయని అంటున్నారు.దీనితో రెండు వర్గాల మద్య కార్యకర్తలు నలిగి పోతున్నారు. గతంలో ఎన్నడు లేని విదముగా సాదరణ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి తరుపు నుండి రెబల్ అభ్యర్థి రంగములో ఉన్న దాఖనాలు లేవని చెప్పాలి, మరి ఈసారి ఈ పరిస్థితులు వస్తున్నాయని వాదనలకు బలం చేకూరుతోంది.అయితే తెలుగు దేశంలో నెలకొన్న వర్గ పోరుతో అల్లాతుంటే వైసిపి సీనియర్‌నాయకులు కాస్తా ముందు అడుగు వేసి ఇప్పటికే సుడిగాలి పర్యటనలు మొదలు పెట్టారు.

## శ్రీ రాఘవేంద్ర డిగ్రీ

## కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు,డిసెంబరు 22,ప్రభాతవార్త** : శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో వైసిపి పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు చేయడం దేనికి సంకేతమని వెంటనే కళాశాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి అన్నారు. శుక్రవారం కామ్రేడ్ జ్యోతిబసు భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండ కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండ అరకొర అడ్వాన్స్‌లతో యాజమాన్యం కడుపు మాడుస్తుందన్నారు. కళాశాలలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు చేయడం చూస్తుంటే ఇది కళాశాలనా..లేక ఒక పార్టీకి తొత్తుగా..మారడం సరైంది కాదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని అధ్యాపకుల పెండింగ్ వేతనాలు ఇచ్చి కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి

## శ్రీలక్ష్మీవెంకటేశ్వర ఆలయం ముస్తాబు

**వెల్దుర్తి,డిసెంబర్22,ప్రభాతవార్త** : ఈనెల 23న నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవం సందర్భంగా పట్టణ సమీపంలోని జర్నలిస్టుకాలనీలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సద్గురుసాయినాథ అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయానికి విద్యుత్‌దీపాలు,పూలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షులు బి.వి.నాగసుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణాన్ని యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున చేస్తున్నట్లు తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలికవసతులకు ఏర్పాట్లుచేశారు.భక్తులకు ఉత్తరద్వార దర్శనం ఉంటుందన్నారు.భక్తులందరికి అల్పాహారం ఏర్పాటుచేస్తు న్నామన్నారు. సాయంకాలం గ్రామంలో ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం ఉంటుందని,ఈ కార్యక్రమాలకు ఎక్కువ మంది భక్తులు హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

## సూదేపల్లి చెరువులో గంగమ్మ పూజలు

**-సిఎంకు,పత్తికొండ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు..**

**వెల్దుర్తి,డిసెంబర్22,ప్రభాతవార్త** : మండల పరిధిలోని సూదేపల్లి గ్రామ సమీపంలోని చెరువు వద్ద శుక్రవారం గ్రామవైకాపా నాయకులు రామిరెడ్డి ,వెంకటేశ్వరరెడ్డిలు రైతులతో కలిసి గంగమ్మ పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతుల కష్టాలు తీర్చాలని తలంచిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సిఎం జగనన్న సహాకారంతో హంద్రీనీవా కాలువ నుంచి పత్తికొండ నియోజకవర్గంలోని చెరువులను పైపులైన్ ద్వారా నింపేందుకు చర్యలు తీసుకున్నారన్నారు.ఇందులో భాగంగానే తమ గ్రామ చెరువుకు నీళ్లు వచ్చాయన్నారు.తమ గ్రామ చెరువు నిండుకుండలా ఉందన్నారు.ఇందుకు సహాకరించిన సిఎం జగనన్న,పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నగరంలో ఉండే దుకాణం ఇక్కడ పెట్టడం హర్షణీయం

**నందికొట్కూరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త:** పట్టణ మహానగరాలలో ఉండే వస్త్రదుకాణం నందికొట్కూరులో ప్రజలకు అందుబాటులో పెట్టడం హర్షణీయమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మద్దూరు సుబ్బారెడ్డినగర్‌లో సూరత్‌లోని అతిపెద్ద చీరల తయారీదారు అజ్మీరా ఫ్యాషన్ ప్రైవేట్ లిమిటెడ్ సూరత్, గుజరాత్ కంపెనీవారు ఏర్పాటు చేసిన లక్ష్మీఫ్యాషన్స్ షాప్‌ను చైర్మన్ ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉండడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర ట్రెండ్స్ ఫ్రాంచైజీ యజమాని, లక్ష్మి ఫ్యాషన్స్ అధినేత గుజ్జుల గణేష్‌నాయుడు, శ్రీలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అధినేత గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయులకు

## ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి

**ఆదోని రూరల్,డిసెంబరు 22,ప్రభాతవార్త** : రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదరి ్శ గాదిలింగప్ప,జిల్లా సహాయ అధ్యక్షురాలు జీవితలు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి యుటిఎఫ్ ఆదోని డివిజన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షనర్లకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించే విధంగా నిబంధనలు ఉన్నా కూడా రెండేళ్లుగా నిబంధనలు ఉల్లంఘించి 10వ తేదీ అయినా జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. బకాయిలు రాక ఉద్యోగులు,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వినర్ శ్రీనివాసులు,ఆడిట్ కమిటీ మెంబర్ రామాంజనేయులు,మల్లికార్జున, యుటిఎఫ్ సీనియర్ నాయకులు సునీల్ రాజ్‌కుమార్,ఎల్‌కె బసప్ప,నరసయ్యగౌడ్ ,పెద్దయ్య,నారాయణ,శివకుమార్‌గౌడ్,జహంగీర్,జగన్‌మోహన్‌రావు,విష్ణు,ఉసేని,పెద్దయ్య,లింగన్న,రంగనాయకుల ు,నాగేంద్ర,సుధాకర్, బాలాజీ రావు,రంగన్న,అమీన్,సాదిక్,ఇమ్రాన్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ,డిసెంబరు 22,ప్రభాతవార్త** : క్రిస్మస్ పండుగ సందర్భంగా తెర్నేకల్ గ్రామంలో ఏబియం చర్చి సంఘ పెద్దలు,యవ్వనస్తుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామసర్పంచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ పోటీలకు మొదటి బహుమతి రూ.30వేలు వైసిపి రాష్ట్ర నాయకులు జేసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, 2వ బహుమతి రూ.20వేలు వైసిపి జిల్లా కోశాధికారి కొత్తకాపు మధుసూదన్ రెడ్డి,3వ బహుమతి రూ.10వేలు మండల ఎంపిపి భర్త దాసరి లుముంబా, 4వ బహుమతి రూ.5వేలు ఉప సర్పంచ్ భర్త ఈరన్న,ఎంపిటిసి నమ్మాలా శ్రీనివాసులు ఇవ్వనున్నట్లు సర్పంచ్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో పాల్గొనే వారు ఈ నెల 24వ తేదీలోపు రూ.500లు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9642045942,9966558718ను సంప్రదించాలన్నారు.

## పాత్రికేయుని పై దాడి చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి

**బేతంచెర్ల,డిసెంబర్22,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని ఆస్పరి మండల విలేకరిపై దాడిచేసిన దుండగులను అరెస్ట్ చేయాలని ఏపీయుడబ్ల్యూజే జిల్లా నాయకులు డి.వెంకటరాముడు,సీపీఎం నాయకులు యల్లయ్య,సీపీఐ నాయకులు భార్గవ్,బీఎస్పీ నాయకుడు రాముడులు డిమాండ్ చేశారు.విలేకరుల పై దాడులు అరికట్టాలని స్థానిక పాతబస్టాండ్ నందు విలేకరులు వామపక్షా పార్టీల నాయకులు,బీఎస్పీ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు రాస్తా రోకో చేసిన నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన ఆస్పరిలో ఫ్లెక్సీల విషయంలో ఇరువర్గాలు ఘర్షణ పడుతున్న దృశ్యాన్ని చిత్రీకరించిన విలేకరి పై ఒక వర్గం దుండగులు దాడి చేయడం అమానుషమన్నారు.వైసీపీ నాయకులు ప్రతిసారి ప్రజాస్వామ్యాన్ని మంటగలిపే విధంగా పత్రికా విలేకరుల పై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని వారన్నారు.వెంటనే దుండగులను పోలీసులు అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల ప్రజాసంఘాలతో కలిసి భారీఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు,జర్నలిస్టులు బందరాముడు,జోల్లు మద్దిలేటి,సుబ్బరాయుడు, వేణుగోపాల్,పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆటస్థలం లేక క్రీడల్లో రాణించని విద్యార్థినీలు

**మద్దికెర,డిసెంబరు 22,ప్రభాతవార్త** : మద్దికెరలోని కెవిఆర్ జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న టువంటి 6-10వ తరగతి విద్యార్థినీలు దాదాపు 300మందికిపైగా ఉన్నా ఆటస్థలం లేక క్రీడల్లో రాణించలేకపోతున్నామని విద్యార్థినీలు వాపోయారు. చదువు చెప్పడానికి సంపూర్ణంగా ఉపాధ్యాయురాలు ఉన్నప్పటికీ ఆట నేర్పించడానికి వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఆడుకోవడానికి ఆట స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. స్కూల్ ఆవరణలో ఒక పక్క బోధన జరుగుతుంటే మరో పక్క ఆడుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. ఆడుకోవడానికి సామాగ్రి ఉన్నప్పటికీ స్థలం లేకపోవడంతో ఆడుకోలేకపోతున్నామని పలువురు విద్యార్థినీలు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు మాలో ఉన్న ఆట నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మాకు ఒక గ్రౌండ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## వెల్దుర్తిలో అంగన్‌వాడీల ర్యాలీ

**వెల్దుర్తి,డిసెంబర్22,ప్రభాతవార్త** : మండల కేంద్రమైన వెల్దుర్తిలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారంతో 11వ రోజుకు చేరాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి,నాయకులతో కలిసి అంగన్‌వాడీలు దీక్ష శిబిరం వద్ద నుంచి పాతబస్టాండ్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు.పాతబస్టాండ్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.దీంతో కాసేపు రాకపోకలు స్తంభించాయి.చిన్నారులను మొదలుకొని గర్భిణీలు,బాలింతలకు తమదైన శైలిలో సేవలు అందించిన ప్రభుత్వం తమ గోడును పట్టించుకోవడం లేదన్నారు.కరోనా సమయంలోనూ ముందుండి ప్రజలకు సేవ చేశామని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి,అంగన్‌వాడీల సంఘం నాయకులు చాందినీ,ఈదమ్మ,సుజాత,సావిత్రి,వెంకటేశ్వరమ్మ,రేణుక,రాధమ్మ,వరలక్ష్మీ,షమీనాబేగం పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు ఐకమత్యముగా ఉండి గుర్తింపు చెత్తుకోండి

**నంద్యాల,హస్పటల్,డిశంబరు 22,ప్రభాతవార్త** : పట్టణాల్లో మురికి వాడల్లో వైద్యసేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు ఐకమత్యముగా ఉండి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి పిలుపు నిచ్చారు ముఖ్యంగా మనమందరము గ్రామాల్లో సేవలు చేస్తున్నాము కాబట్టి చెడ్డ పేరు లేకుండా మన పనులు మనము చేస్తు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.

## మంత్రి గుమ్మనూరు అనుచరులను కఠినంగా శిక్షించాలి

**గోనెగండ్ల డిశంబరు 22 ప్రభాతవార్త** : విధి నిర్వహణలో ఉన్న ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేకరి శివకేశవుల పై దాడికి పాల్పడిన మంత్రి గుమ్మనూరు జయరామ్ అనుచరులను కఠినంగా శిక్షించాలని గోనెగండ్ల మండల ఏపీయూడబ్ల్యుజే సంఘం మండల శాఖ అధ్యక్షుడు అక్బర్‌భాషా,తాలూకా సంఘం ఉపాధ్యక్షుడు కట్టుబడి కలీల్‌బాషా,షఫిబాషా,కరుణాకర్ డిమాండ్ చేశారు.శుక్రవారం తహశీల్ధార్ కార్యాలయం ఎదుట అరగంట పాటు ధర్నా నిర్వహించారు.మంత్రి అనుచరులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్ధార్ వేణుగోపాల్‌కు,వినతి పత్రం అందజేశారు. టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, ఏపీయూడబ్ల్యుజే సంఘం నాయకులు బాబునాయుడు,ఈశ్వర్,ఖాజా,సురేష్‌నాయుడు,నరేష్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 24న ముస్లీం, మైనార్టీ ఆత్మీయ సదస్సు

**ఆదోనిలీగల్, డిసెంబర్22, ప్రభాతవార్త;** రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆదోని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి కె.మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన జేబీ గార్డెన్‌లో ముస్లీం, మైనార్టీ ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కర్నూలు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఆప్సార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఆదోనిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదోని నియోజకవర్గంలోని ముస్లీంలు, మైనార్టీ నాయకులు, యువకులు, ముస్లీం సోదరులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా శాసనమండలి మాజీ చైర్మన్, పొలిట్ బ్యూరో సభ్యులు అహ్మద్‌షరీఫ , మాజీ మంత్రి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.ఎం.డి.ఫరూక్, మైనార్టీ నాయకులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కర్నూలు పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు ఆప్సార్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కేయండీ అల్తాఫ్ హుసేన్, సీనియర్ నాయకులు కే.ఎం.ముజీబ్‌అహ్మద్, రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్‌రెడ్డి, బండి మహబూబ్‌బాషా, పట్టణ, మైనార్టీ అధ్యక్షులు సాదుల్ల, జిల్లా కార్యదర్శి అరీఫ్‌బాషా, సీనియర్ నాయకులు జాఫర్ పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పతకాలు అమలు బాబుకే సాధ్యం

**నందికొట్కూరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలు(సూపర్ సిక్స్)పతకాలను అమలు చేయడం టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందని టిడిపి నాయకులు వీరం ప్రసాద్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో పార్టీ ఆదేశాల మేరకు భవిషత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, సుందర్‌రెడ్డి, రామచంద్రయ్య, వివేక్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 24న ఆలూరులో మహా సింహగర్జన

**హొళగుంద,డిసెంబరు 22,ప్రభాతవార్త** : ఈ నెల 24వ తేదీన ఆదివారం ఆలూరులో మాదాసి-మాదారి కురువ మహా సింహగర్జన శశికళ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో తలపెట్టడం జరిగిందని మాదాసి-మాదారి కురువ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కాలికా ప్రసాద్,సలహాదారుడు శేషప్ప,ఎల్లార్తి సర్పంచ్ దర్గప్ప, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,మాదాసి-మాదారి కురువ ప్రధాన కార్యదర్శి కురువ మల్లయ్య,మండల అధ్యక్షుడు పంపన్నలు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన హొళగుందలో మాదాసి-మాదారి కురువ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా సింహగర్జన కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపి, తెలంగాణ,కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యులు,ఎంపిలు,ఎమ్మెల్యేలు,మంత్రులు భారీ స్థాయిలో పాల్గొంటారని కావున మాదాసి-మాదారి కురువలు భారీ ఎత్తున పాల్గొనాలన్నారు. పార్టీలకతీతంగా ఈ కార్యక్రమానికి హాజరై భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కురువలు అన్ని రకాలుగా రాజకీయంగా,సాంఘీకంగా,ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ఈ సభ తోడ్పాటు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ముద్దట మాగి గాది,కోశాధికారి గర్జప్ప,ఎల్లార్తి శేషప్ప,సర్దార్,కమిటీ మెంబర్ సిద్దప్ప,డాక్టర్ చంద్రశేఖర్,పేటప్ప,పెద్ద సిద్దప్ప,పెద్ద బీరప్ప,పెద్దహ్యాట అడివప్ప,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

**నందికొట్కూరు,డిసెంబర్ 22,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో ప్రంచ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా డిప్యూటి డి.ఇ.ఓ. ఎన్.హానుమంతరావు హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు ప్రంచ ప్రఖ్యాత గణిత మేధావిగా భారతదేశానికి చెందిన శ్రీనివాస రామానుజన్ గుర్తింపు పొందారని, ఆయన గణితంపై చిన్న వయస్సులోనే మంచి ప్రతిభను చాటి పేరు ప్రఖ్యాతలు పొందారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి తన ప్రతిభను చాటాలని తెలిపారు. విద్యార్థులు గణితానికి సంభంధించిన నమూనాల చార్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నిర్మిలాదేవి, ఇన్‌చార్జ్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు రవీంద్రా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ వై జోసెఫ్‌కు సన్మానం

**ఆళ్లగడ్డ, డిసెంబరు 22, ప్రభా తవార్త:** వైయస్ఆర్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పాస్టర్ ఎద్దుల జోసెఫ్‌ను ఆళ్ల గడ్డ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ కెఎం సామేల్ అధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. శుక్ర వారం ఆళ్లగడ్డ పట్టణం ఎల్ఎం కాంపౌండ్‌లోని ప్రేయర్ పవర్ చర్చిలో సెమీక్రిస్మస్ తాలూక పాస్టర్ల సదస్సు ఆళ్లగడ్డ పాస్టర్స్‌వెల్ఫేర్ అసిసోసియేషన్ ప్రసిడెంట్ జెఎం సామేల్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రిస్టియన్ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఎద్దుల జోసెఫ్ హాజరయి మాట్లాడుతూ గౌరవ వేతనం పొందని పాస్టర్లకు ప్రభుత్వంతో మాట్లాడి వారికి గౌరవ వేతనం అందేవిధంగా చుస్తానన్నారు. అలాగే చర్చిల నిర్మాణాలకు ప్రభుత్వ నిధులు కేటాయించాలని ప్రభుత్వంతో చర్చించి నిధుల కోసం కృషిచేస్తామన్నారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అనంతరం పాస్టర్లకు దుస్తులు ఆయన చేతులమీదుగా పంపిణి చేశారు.తాలూకలోని అన్ని మండలాల నుండి ఇండిపెండెంట్ పాస్టర్లు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి

**కొలిమిగుండ్ల,డిసెంబర్22,ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పోతిరెడ్డి రామసుబ్బారెడ్డి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లు,దోబీ ఘాట్ నిర్మాణం,స్మశానవాటికల అభివృద్ధి కోసం పనులు చేపట్టినట్లు తెలిపారు.వచ్చే జనవరి నుండి కొలిమిగుండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాలకు సంబంధించిన సమస్యలను గ్రామపెద్దలు,నాయకుల నుండి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ప్రధాన సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అవసరమైన చిన్న చిన్న పనులను తమ సేవాట్రస్ట్ సొంత నిధులతో చేపడతామని పేర్కొన్నారు.ఈ సందర ్భంగా క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలతోపాటు కొలిమి గుండ్ల మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నార.ఆయా గ్రామాల నాయకులు,పెద్దలు సేవాట్రస్ట్‌కు సహకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. పోరెడ్డి మహేశ్వరరెడ్డి,వడ్డె కేశవ,గూటం ఎర్ర కంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

**ఆలూరు,డిసెంబరు 22,ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్నాము తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,అంగన్‌వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ తాలుక కార్యదర్శి జయశ్రీలు అన్నారు. శుక్రవారం పట్టణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని 11వరోజు సమ్మెలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్రలో భాగంగా అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. సిఐటియు నాయకులు షాకీర్,కృష్ణ,అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ నాయకులు భారతి,బాలరంగమ్మ,లక్ష్మీ,సరస్వతి,పుష్పావతి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి అనాగరికం

**ఎమ్మిగనూరుక్రైం, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**ఆలూరు తాలూకా ఆస్పరి మండల ఆంధ్రజ్యోతి విలేకరి శివకేశవ్‌పై కార్మిక శాఖా మంత్రి గుమ్మనూరు జయరామ్ సోదరులు ప్రోద్భంలతో వైకాపా శ్రేణులు దాడి చేయడం అనాగరికమని ఎమ్మిగనూరు తాలుకా అధ్యక్షులు బి శ్రీనివాస నాయుడు, పట్టణ అధ్యక్షులు జీబి పరమేశ్వరలు అన్నారు. ముందుగా స్థానిక సోమప్ప సర్కిల్ నందు రాస్తోరోకలు నిర్వహించి తహశీల్దార్ కార్యలయనికి చేరుకోని జరిగిన సంఘటనలును డిటికి తెలియచేసి విలేకరిపే దాడి చేసిన మంత్రి అనుచరులను వెంటేనే అరెస్ట్ చేసి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలగే విలేకర్లపే జరుగుతున్న దాడులకు ప్రభుత్వం సమాదనం చెప్పలని ఎప్పడు లేనివ విధంగా రాష్ట్రంలో,జిల్లాలో జరుగుతున్నాయిని ముఖ్యంగా కర్నూలు జిల్లాలో అలూరు మండలంలో ఎక్కువగా దాడులు చేస్తు న్నారని జిల్లా ఎస్పీ వెంటేనే వారిపై చర్యలు తీసుకోని ఇలాంటి సంఘటనలు జరగకుండా తగుజాగ్రతలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి, జిల్లా నాయకులు, తాలుకా, పట్టణ నాయకులు పాల్గోన్నారు.

## ప్రవేట్ వైద్యశాలలు ప్రజలకు అన్ని వేళలో సేవలు అందిస్తాం



**ఆత్మకూరు డిసెంబర్22, ప్రభాతవార్త:** ప్రవేట్ వైద్యశాలలో ప్రజలకు అన్ని వేళలో సేవలు అందించే విదంగా వైద్య సిబ్బంది ముందుంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు గోవింద రాజులు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ట్రెజరర్ వంశీధర్‌సింగ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణం లోని చక్రం హోటల్ సమావేశ భవనంలో వైద్యులు అందరు కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించు కున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా కర్నూలు జిలా కిమ్స్ ఆసుపత్రి జనరల్ పిజిషియన్ గోపినాద్‌రెడ్డి, ఆర్థోపెటిక్ కిరణ్‌కుమార్‌లు హాజరైయ్యారు. వీరిని గౌరవ ప్రధంగా పూలపుష్పాలతో, శాలువలతో యూనియన్ అధ్యక్షులు ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలు కీలక మైన అంశాలపై చర్చించుకున్నారు. అత్యావసర పరిస్థితులో ప్రజలకు కావాల్సి న మెరుగైన వైద్యసేవలు అందించే విదంగా ప్రవేట్ ఆసుపత్రులో అందుబాటులో ఉండాలని వివరించారు. ముఖ్యంగా కొన్ని చోట్ల అనాధికార వ్యక్తులు వైద్యరంగం ముసుగులో దోపిడి దారులుగా మారుతున్నారని వివరించారు. ప్రజలు ఇలాంటి వైద్యులు నమ్మి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఎంతో గొప్ప చదువులు చదివి ఎంబిబిఎస్, ఎండిలుగా స్పెషలిస్టులుగా పేరుప్రఖాత్యాలు వైద్యరంగంలో ఉన్న వైద్యులతోనే చికిత్స తీసుకున్న విదంగా ప్రజలు ముందకు వెళ్లాలని తెలిపారు. పట్టణ ప్రజలకు అన్ని విదాలుగా వైద్య సదుపాయాలు కల్పిస్తు ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉంటూ అత్యావసర సమయంలో వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వైద్యులు రాయుడు, మన్సుర్, జరీన, ప్రసన్నలక్ష్మి, నాగన్న, ప్రవేట్ వైద్యశాలల వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

**చాగలమర్రి,డిసెంబర్22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయేలా అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజుయాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని 212వ బూత్ పరిధిలో ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల కరప త్రాలను ప్రజల్లోకి తీసుకువెలుతూ ప్రచారంలో పాల్గొన్నారు.భూమి అఖిలప్రియ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు యువత,మహిళలు పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం తెలపడం హర్షించదగ్గ విషయమన్నారు.యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందని లోకేశ్ సమర్థవంతమైన నాయకుడిగా ఎదిగారన్నారు.పాదయాత్రలో ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడంతోనే అన్ని వర్గాల ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారన్నారు.యువగళం పాదయాత్ర ముగింపుసభకు అశేష జనవాహిని పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారన్నారు గుత్తి నరసింహులు,వార్డు ఇన్‌చార్జ్ చిన్న నరసింహారెడ్డి,బూత్ ఆపరేటర్లు మోహన్‌కృష్ణ,చంద్రబాబు,సుధాకర్‌రెడ్డి,చాంద్‌బాషా,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జీవన వీచికలు.. భగవద్గీత శ్లోకాలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

**గీతా మర్మం:** ఆరోగ్యమే మహాభాగ్యం ఈ సూక్తిని వినని వారుండరు.. అయితే ఆ మహాభాగ్యాన్ని పొందడానికి ఏం చేయాలో భగవద్గీత సూచిస్తుంది..

**ఎంత తినాలి:** ఎప్పుడు, ఎంత అవసరమో అంత ఆహారం, విశ్రాంతి ఈ దేహానికి ఇవ్వడం మొదటి ఆరోగ్య రహస్యం.. ఈ విషయాన్ని భగవద్గీత(6.16) శ్లోకాలలో భగవానుడు..'అర్జునా! మితిమీరి తినడం, పూర్తిగా తినకపోవడం, అతిగా నిద్రపోవడం, అస్సలు నిద్రపోకుండా ఉండటం.. అలాంటి వాడికి యోగం ప్రాప్తించదు' అని సూచించాడు.. అందుకే ఆహార విహారాల్లో నియమంగా ఉండాలని గీత బోధిస్తుంది.. మనం అనుకున్న కార్యాన్ని సాధించాలంటే 'అతి'కి దూరంగా ఉండాలి..ఇక మనం తినే ఆహారం జిహ్వాకు ఆహ్లాదాన్ని ఇచ్చేదిగా కాకుండా, సులభంగా జీర్ణమయ్యేది గానూ, దేహానికి పుష్టిని ఇచ్చేదిగానూ ఉండాలని భగవద్గీత బోధిస్తుంది.. మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలో, ఎలాంటి ఆహారం తీసుకోకూడదో భగవద్గీత 17-8,9,లలో సూచిస్తుంది..ముఖ్యంగా కారం, పులుపు, ఉప్పు, అతి వేడి, రసహీనం, దాహం కలిగించేవి, చల్లబడినవి, దుర్గంధపూరితమైనవి, కలుషితమైనవి తినకూడదు.. ఈ ఆహార పదార్థాలు మందబుద్ధికి, చపలచిత్తానికి కారకాలు.. మనస్సు చంచలంగా ఉంటే ఏ కార్యాన్నీ ఏకగ్రతతో చేయలేం.. నైపుణ్యం సాధించలేం..యోగి కావాలనుకున్నవాడు పై నియమాలను పాటించాలనీ లేకపోతే యోగం సాధ్యం కాదనీ భగవాన్ శ్రీకృష్ణుడు బోధించాడు..అయితే కళ్లు మూసుకుని ధ్యానం చేయడమే యోగం కాదు, కళ్లు తెరచి కర్తవ్య నిర్వహణ చేయడం కూడా యోగమే అన్నది భగవానుడి భావన.. అందుకే భగవద్గీతను అర్జునుడికి కార్యరంగంలోనే బోధించాడు కానీ ఏ అరణ్యాల్లో నో కాదు. స్వధర్మ నిర్వహణ గురించి శ్రీకృష్ణుడు అర్జునుడికి చేసిన బోధ మనందరికీ వర్తిస్తుంది..

**మనోబలమే మహాబలం:** దేహపుష్టి ఎంత ఉన్నా, మనోశక్తి లోపిస్తే కార్యసాధనలో సఫలం కాలేం.. ఇందుకు అర్జునుడే నిదర్శనం.. అర్జునుడు మహా బలవంతుడు, మహా పరాక్రమశాలి..కానీ అతడిని మానసిక బలహీనత ఆవరించి కర్తవ్యవిముఖుడ్ని చేసింది.. అలాంటి పరిస్థితుల్లో శ్రీకృష్ణుడు అర్జునుడిని ఉత్తేజ పరుస్తూ అతడిలోని అంతర్గత శక్తిని గుర్తు చేస్తూ ఇలా బోధించాడు..'క్లైబ్యం మాస్మగం: పార్థ నైతత్త్వయ్యుపపద్యతే: క్షుద్రం హృదయ దౌర్భల్యం త్యక్త్వోష్ట పరంతప' (భగవద్గీత-2,3).. దీనికి అర్థం.. అర్జునా! అధైర్యపడకు..నీకు ఈ పిరికితనం తగదు.. లెమ్ము.. ఈ మనోదుర్బలత్వాన్ని వదలి కార్యోన్ముఖుడవుకమ్ము.. మనం కూడా చాలా సందర్భాల్లో మనం చేయాల్సి న కార్యానికి అన్ని విధాల సిద్ధమవుతాం.. కానీ హఠాత్తుగా ఏదో ఒక తెలియని బలహీనత మనల్ని నిస్తేజుల్ని చేస్తుంది..అలాంటి సమయంలో ఈ గీత బోధ మనం గుర్తు చేసుకోవాలి..అందుకే స్వామి వివేకనందుడు భారతజాతికి నిర్భయత్వాన్ని నూరిపోస్తూ ' ఈ ఒక్క శ్లోకంలో సమస్త భగవద్గీత సారం ఇమిడి ఉంది..పరిస్థితులకు భయపడి వెనుకకు తగ్గడం వల్ల సాధించేది ఏమీ లేదు.. అధైర్యపడి కర్తవ్యం నుండి వెనుకడుగు వేయడం వల దురదృష్టం పారిపోదు' అని అంటాడు.. అయితే ఎల్లవేళలా మనతో పాటు ఉంటూ మనల్ని ఉత్తేజపరచే మార్గదర్శకులు దొరకడం సాధ్యంకాకపోవచ్చు.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలి.. అందుకు భగవాన్ శ్రీకృష్ణుడు ఎల్లప్పుడూ ఇంకొకరిపై ఆధారపడటం మంచిది కాదని (భగవద్గీత-6-5) చెబుతూ 'ఉద్ధరేదాత్మ నాత్మానం' మనిషి తనను తాను ఉద్ధరించుకోవాలి, తన పతనానికి తానే కారణం కాకూడదు.. తనకు తానే మిత్రుడు, తనకు తానే శత్రువు' అంటూ స్వీయశక్తిపై ఆధార పడాలని బోధించాడు..

విదేశీయులు మన 'భగవద్గీత'ను చదివి వ్యక్తిత్వ వికాసం, మేనేజ్‌మెంట్ మెళుకువలంటూ సదస్సులు నిర్వహిస్తుంటే మనం వాటిలో పాల్గొని అద్భుతమంటూ వారిపై పొగడ్తల వర్షం కురిస్తున్నాం..అయితే భగవద్గీత ఓ పురాణ గ్రంథమని, దాన్ని పారాయణం చేసి పూజాగదికే పరిమితం చేస్తున్నాం.. అంతేగానీ, అది కేవలం పారాయణానికే కాదు. మన జీవన గమనంలో దారి దీపమని గ్రహించలేకపోతున్నాం.. ప్రఖ్యాత అమెరికా రచయిత హెన్రీ డేవిడ్ థోరో 'నేను ప్రతిరోజూ ఉదయాన్నే భగవద్గీత సందేశసారంతో నా బుద్ధికి స్నానం చేయిస్తాను'..అన్న మాటలు మనందరికి కనువిప్పు కావాలి..

## వీరారెడ్డిని పరామర్శించిన తిక్కారెడ్డి



**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన బిసిసెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి తండ్రి అయిన వీరారెడ్డిని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ తిక్కారెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీరారెడ్డి గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ప్రస్తుతం ఇంటిలో ఉండగా సమాచారం తెలుసుకున్న తిక్కారెడ్డి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. సమయానికి మంచి ఆహారం, మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, కృష్ణమోహన్‌రెడ్డి, విజయరామిరెడ్డి, పవన్, సాయికుమార్‌రెడ్డి, జెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలో ఎస్ఐ జాబ్ సాధించిన రైతు బిడ్డ



**చాగలమర్రి, డిసెంబర్22, ప్రభాత వార్త:** మండలంలోని తోడేళ్లపల్లె గ్రామానికి చెందిన రైతు ఓబులేసు, వెంకటలక్ష్మమ్మ దంపతుల రెండవ కుమారుడైన మైదుకూరు వీరప్రతాప్ ఇటీవల విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో మొదటి ప్రయత్నంలోనే ఏపీఎస్పీ విభాగంలో 31వ ర్యాంక్ సాధించి ఎస్ఐగా ఎంపికయ్యారు. వివరాల మేరకు వీరప్రతాప్ తమ స్వగ్రామమైన తోడేళ్లపల్లెలో 1 నుండి 5వ తరగతి వరకు, ముత్యాలపాడు గ్రామంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాలలో 10వ తంగతి వరకు నంద్యాలలో పాలిటెక్నిక్, ఒంగోలులో ఎంటెక్, బీటెక్ చేశారు. సాఫ్ట్‌వేర్ రంగం పై ఆసక్తిలేకపోవడంతో ఎస్ఐ ఉద్యోగం సాధించాలనే ధృఢసంకల్పంతో ఎక్కడ అవకాశాలు వచ్చినా వెళ్లకుండా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా అన్నివదిలేసి గ్రామంలో తండ్రికి చేదోడువాదోడుగా వ్యవసాయం చేస్తున్నాడు. ఎస్ఐ పోటీ పరీక్షలకు ప్రిపేర వుతూ మొదటి ప్రయత్నంలోనే ఏపీఎస్పీ ఎస్ఐ ఉద్యోగం సాధించాడు. ఎస్ఐ జాబ్ సాధించిన వీరప్రతాప్‌కు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు అభినందనలు తెలిపారు.

## వలసలు వద్దు.. ఉపాధి హామీ ముద్దు..

:- పిడి అమర్‌నాథ్‌రెడ్డి



**మద్దికెర, డిసెంబరు 22, ప్రభాతవార్త :** వలసలు వద్దు.. ఉపాధి హామీ ముద్దు..అని పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మద్దికెరలో ఉపాధి కార్యాలయం నందు 2022-23కి సంబంధించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పిడి అమర్‌నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలసలు నివారించి ఉపాధి హామీ పనులు కల్పించాలని సిబ్బందికి తెలిపారు. జిల్లాలో మద్దికెర మండలం పెరవలి గ్రామంలో ఉపాధి కల్పించడంలో మొదటి స్థానంగా ఉందన్నారు. మొదట 100రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలకు మరో 50రోజులు పనులు కల్పించడం జరుగుతుందని 100 రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీకి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పించబడునన్నారు. 2024-25కి కూడా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. తదనంతరం రైతు భరోసా సచివాలయ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి మాధవిలత, భాస్కర్, మల్లికార్జున, ఏపిఓ, ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఏలు, మేటీలు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతి



**ఆదోని రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కపటి పొలిమేర స.నం 175 వద్ద గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు ఇస్వి పోలీసులు తెలిపారు. మృతురాలు ఆరెంజ్ కలర్ జాకెట్, ఆకుపచ్చ చీర, చీర అంచులు ఆరెంజ్‌లో ఉండి పూల డిజైన్ కలిగి ఉందని, ఎరుపు రంగు చెప్పులు దానిపైన బంగారు రంగుతో డిజైన్ ఉందని మహిళ గురించి తెలిసిన వారు ఇస్వి పోలీస్‌స్టేషన్ 9121101143కి ఫోన్ చేయాలని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పంట పొలాల్లో వివాహిత అనుమానస్పద మృతి

**బండిఆత్మకూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని కడమలకాల్వ గ్రామానికి చెందిన కొప్పుల దస్తగిరమ్మ (37) అనే మహిళ అనుమానస్పదంగా మృతిచెందినట్లు మృతురాలి తండ్రి చిన్న దస్తగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ మల్లిఖార్జున తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ముత్యాలపాడు గ్రామానికి చెందిన చిన్నదస్తగిరి కుమార్తె కొప్పుల దస్తగిరమ్మను కడమలకాల్వ గ్రామానికి చెందిన శివశంకర్ అనే వ్యక్తితో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గురువారం అత్తవుశేన మ్మతో పొలానికి వెల్లిన దస్తగిరమ్మ పొలం పనులు చేస్తుం డగా మూర్ఛవచ్చి బురదలోనే పడి మృతిచెందిందని కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారని వెంటనే సిబ్బందితో వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని బయటకుతీసుకువచ్చామన్నారు. గతంలో కూడ అనేకసార్ల మూర్ఛవచ్చి పడిపోయిందని కుటుంబ సభ్యులు చెప్పారన్నారు. మృతురాలి తండ్రి దస్తగిరి తన కూతురు మరణం అనుమానస్పందంగా ఉందని ఫిర్యాదుచేయడంతో కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు

# బిసి బాలతిమ్మారెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ గైడ్ల పంపిణీ

- బిసి బాలతిమ్మారెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతోనే గైడ్ల పంపిణీ
- బిసి రాజారెడ్డి చేతుల మీదుగా విద్యార్థినిలకు గైడ్ల అందజేత
- వివిధ హాస్టళ్లల్లోని 430 మంది విద్యార్థులకు గైడ్ల అందజేత
- గైడ్ల విలువ రూ.1.60లక్షలు
- విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి - బిసి రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, డిసెంబర్22, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చునని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. కీ.శే.లు బిసి బాలతిమ్మారెడ్డి వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ హాస్టళ్లల్లో ఉన్న విద్యార్థులకు ఆన్‌ఇన్ వన్ గైడ్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. బిసి బాలతిమ్మారెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతోనే రూ.1.60లక్షల విలువ చేసే ఆన్‌ఇన్‌వన్ గైడ్లను 430 మంది విద్యార్థిని, విద్యార్థులకు బిసి రాజారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం బనగానపల్లె కస్తూర్బా గాంధీ పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిచేతుల మీదుగా గైడ్లను అందజేశారు. ముందుగా కీ.శే.లు బిసి బాలతిమ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఒక ఆశయంను ఏర్పాటు చేసుకుని దానికి అనుగుణంగా ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. గతంలో కనీస వసతులు లేనప్పుడు సైతం ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి చేరుకోవడం జరిగిందన్నారు. విద్యార్థి దశలో తప్పటడుగులు వేయకుండా క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసించాలన్నారు. పిల్లల పై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని ఉంటారని వారి ఆశలను అడియాశలు చేయకుండా తల్లిదండ్రుల కలలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థుల పై ఉంటుందని గుర్తు చేశారు. ప్రస్తుతం చాలా మంది పిల్లలు టీవీలకు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయి విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మా అన్న బిసి బాలతిమ్మారెడ్డి పుస్తకాలు చదివేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతారని ఆయన జీవిత కాలంలో కొన్ని వేల పుస్తకాలు సేకరించి భద్రపరిచారన్నారు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పేద విద్యార్థులకు ఉపయోగపడేలా మంచి కార్యక్రమం చేయాలనే ఉద్దేశ్యంతో గైడ్ల పంపిణీ చేపట్టారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో 10వ తరగతి, ఇంటర్ కీలకమైనవని ఆ సమయంలో తప్పటగుడు వేయకుండా క్రమశిక్షణతో చదవాలన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని చెడు వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు పయణించి మీ భవిష్యత్తకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత పారాయణంతో మనసు ప్రశాంతత:

- భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు..
- అబ్బుర పరిచిన చిన్నారుల కంఠస్థ శ్లోకాలు..



**కోసిగి, డిసెంబరు 22, ప్రభాతవార్త :** శ్రీ కృష్ణ పరమాత్ముని వాక్కుతో వెలువడిన శ్రీ మద్ భగవద్గీతను నిష్ఠతో పారాయణం చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని కర్ణాటక కారెకల్లు శ్రీ సచ్చిదానంద ఆశ్రమం చెందిన శ్రీ శ్రీ శివయోగానంద స్వామిజీ అన్నారు.. గీతా జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక గీతా మందిరంలో చిన్న పిల్లలకు భగవద్గీత శ్లోకాలపై కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు కృష్ణమూర్తి, శ్యాంకుమార్‌దొర, బసప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వామిజీలు ప్రసంగిస్తూ సమస్త వైదిక గ్రంథంల సారమైన భగవద్గీత ప్రతి వారికి వేద విజ్ఞానాన్ని అందిస్తుందని అభివర్ణించారు. ముందుగా శ్రీ కృష్ణ భగవాన్ గీతా చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. అలాగే శ్రీ కృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు చేసారు. భగవద్గీత దేవాది దేవునిచే పలుక బడినందున ఇతర వైదిక గ్రంథములు మానవుడు పఠింపనవసరం లేదన్నారు. ప్రతి వ్యకి శ్రద్ధతో క్రమముగా భగవద్గీతను శ్రవణం చేసి, పఠించాలన్నారు. ప్రస్తుత యుగమున మానవులు లౌకిక కార్యములందు పూర్తిగా నిమగ్నులై ఉన్నందున వైదిక గ్రంథములన్నిటిని పఠించుట సాధ్యపడదని, దీంతో ఈ భగవద్గీత గ్రంథమును భక్తితో చదివితే చాలునన్నారు. ఎందుకంటే ఇది సమస్త వైదిక గ్రంథంల సారమని, ప్రత్యేకించి దేవాది దేవుని చేతనే స్వయాంగా చెప్పబడిన దివ్యా పలుకులన్నారు. ఈ గీతా జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భగవద్గీతా కంఠస్థ పోటీలలో పాల్గొన్న చిన్నారులు వల్లించిన శ్లోకాలు పలువుని అబ్బురపరిచాయి.. 4 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులు తమ నోటినుండి కఠినమైన భగవద్గీతా శ్లోకాలు పఠించడం విశేషం. ఈ పోటీలలో 150 మంది బాల బాలికలు పాల్గొని సంస్కృత శ్లోకాలను వల్లించారు. ఈ కార్యక్రమంలో గీతామందిరం కమిటి చిదానందప్ప కుమారులు ఎరిగేరి శ్రీనివాసులు, ఎరిగేరి వెంకోబ, కొల్లి రామకృష్ణశెట్టి, కొల్లి పార్థసారథి, సత్యనారాయణశెట్టి, ఎరిగేరి కోసిగమ్మ, రిటైర్డ్ విఆర్‌వో వెంకటరెడ్డి, ముకుంద కృష్ణమూర్తి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సమీరా సిద్దారెడ్డి, టీచర్లు నరసయ్య, మహాలక్ష్మి, పూజారి శంకర్, డాక్టర్ గోపాల్, బండారి రంగస్వామి, చింత వెంకటేశ్, సాయికుమార్, పవన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తీర్చడమే బిసివై పార్టీ ఉద్దేశం

## - పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన నాయకులు



**మద్దికెర, డిసెంబరు 22, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల కోసమే భారత చైతన్య యువజన పార్టీ పుట్టుకొచ్చిందని బిసివై పార్టీ తాలుక ఇంచార్జ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మొదటగా గ్రామదేవత మద్దమ్మ అవ్వఉక ప్రత్యేక పూజలు నిర్వహించి మొదటి మేనిఫెస్టోను విడుదల చేశారు. ఇంటింటికి తిరుగుతూ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసివై పార్టీ హామీ ఇచ్చిందంటే అమలుపరిచే భాధ్యత మాది అని కుల, మత వర్గ భేదాలు లేకుండ సంక్షేమ పథకాలు అందించడమే మా పార్టీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పార్టీ ఆవిర్భవించిన రెండు నెలల్లోనే మంగళగిరిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో 500ల కంపెనీలను పిలిపించి జాబ్‌మేళాను నిర్వహించిందన్నారు. ఇందులో 35వేల మందికి ఉద్యోగాలను కల్పించడం జరిగిందన్నారు. అధికారం లేకపోయినా యువత కోసం 500కంపెనీలను పిలిపించి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం దిశగా పార్టీని తీసుకెళ్లి అధికారంలోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు ప్రజల మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసివై సమన్వయ సారథి నరేష్‌కుమార్ యాదవ్, మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్, బొబ్బే పక్కీరప్ప, రాజా, బాలు యాదవ్, కంది వరుణ్‌కుమార్ యాదవ్, చెన్నకేశవులు, సత్తార్ వలి, లక్ష్మీనారాయణ, కురువ రామాంజనేయులు, బొబ్బే సుబ్బయ్య, సుధాకర్, మహేంద్ర, కొండ అడివప్ప, నాగరాజు, ఈశ్వర్, విజయ్, భరత్, నాగరాజు, పరశురాముడు, రంగన్న, నరసప్ప, చిన్న మదన్, శ్రీహరి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేస్తున్నాం..

:- ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ



**ఆదోని రూరల్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేస్తున్నామని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ సమావేశ మందిరం నందు సబ్ కలెక్టర్ ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 9వ తేదీ వరకు ఫారం 6,7,8కి సంబంధించిన దరఖాస్తు చేసుకున్న ఫారాలను డిసెంబరు లోపు పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏదైన సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులకు సబ్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశానికి తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఉప తహశీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, ఉప తహశీల్దార్(ఎలక్షన్)ఇజాజ్ అహ్మద్, డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలన అధికారి వీరభద్రప్ప, ఎంపిడిఓ కార్యాలయ పరిపాలనాధికారి విజయశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గుడెసులు దగ్దం. - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్‌లు ఉన్న ఎల్లమ్మ బీడులో నివాసం ఉంటున్న నిరుపేద సుశీలమ్మ,, రాధమ్మల గుడెసులకు విద్యుత్ శాఖా వల్ల బూడిద అయిందని విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి సంఘటన స్థలనికి చేరుకోని బాదితులను పరామర్శించి తమ వంతుగా వారికి 50కేజీల బియ్యంని ,బ్యాళ్లు, దుప్పట్లు, చీరలు, నిత్యావసర సరుకులతో పాటు వారికి రూ 2వేలను అందించారు. టీడిపి పార్టీ మీ కుంటుబాలకు అన్నివిదాలుగా అండగా ఉంటుదని తెలిపారు. అలగే స్థానిక తహశీల్దర్‌కు సమాచారం తెలిపి వారికి తగ్గిన న్యాయం చేయాలని కోరారు.

## ప్రారంభమైన బండలాగుడు పందెలు



**బేతంచెర్ల, డిసెంబర్22, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మహాలక్ష్మిసమేత, శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ముక్కోటి ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడు, ధర్మకర్తలు ప్రారంభించారు. ముందుగా ఆలయ వేదపండితులు, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాల అనంతరం లక్ష తులసిదాళార్చన, శ్రీ సుదర్శన హోమం, మంత్ర పుష్ప సమర్పణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే కలశస్థాపన, దేవస్థాన విద్వాంసులచే నాదస్వర కచ్చేరి, విశేష పుష్పాలంకరణ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ తదితర సేవలను నిర్వహించారు. అనంతరం ఈవో పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో గజవాహన సేవలో దేవస్థానం పురవీధుల గుండా స్వామిఅమ్మవార్లను మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. రాత్రి 9గంటలకు శ్రీకృష్ణ తులాభారం అలకసీను, భక్తచింతమణి పూర్తి నాటకం భక్తులను ఆకట్టుకుంది. 23వ తేది న్యాకేటగిరి వృషభరాజములుకు బండలాగుడు పోటీలు ప్రారంభం కానున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఐఏఎస్ అధికారి ప్రత్యేక పూజా



**మహానంది, డిసెంబరు 22, ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం ఏపీ అకౌంట్స్ డిపార్టుమెంటు ఐఏఎస్ అధికారి భాస్కర్‌రెడ్డి కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు శాంతారామ్‌బట్, ఆలయ ఏఇఓ మధు తదితరులున్నారు.

## ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలి



**కర్నూలుకలెక్టరేట్, డిసెంబర్22, ప్రభాతవార్త:** ఇండియా కూటమి ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు డిమాండ్ చేశారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ ఇండియా కూటమికి చెందిన 146 మంది ఎంపీలను పార్లమెంట్‌లో సస్పెండ్ చేయడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు అద్దంపడుతుందని విమర్శించారు. శుక్రవారం రాజీవ్‌విహార్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అప్రజాస్వామిక పద్ధతిలో ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమని ఇది న్యాయమా అని ప్రధాని మోడీని ప్రశ్నిస్తున్నామని పార్లమెంట్ చరిత్రలో ఇలాంటి సంఘట నలు ఎప్పుడు జరగలేదని మోడీ, అమిత్‌షాలు ఎన్నికల సమయంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇలాంటి సంఘటనలు సృష్టిస్తున్నారని ఓట్లు దండుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేసిందిలేదని తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో ప్రధాని నరేంద్రమోడీ వంద లక్షల కోట్లు అప్పు చేశారని ఆ అప్పుకు తగ్గ అభివృద్ధి ఏమిలేదని వారు చేసిన అభివృద్ధి పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పీసీసీ ఉపాధ్యక్షులు సుధాకర్‌బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నియంతృత్వ ధోరణి అవలంభిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలు బుద్ది చెప్పే సమయం ఆసన్నమైందని దేశ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రామ కృష్ణ, కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీలా, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు వెంకట సుజాత, డీసీసీ సెక్రటరీ రియాజుద్దీన్, ఎస్సీ సెల్ డబ్ల్యు.సత్యరాజ్, మైనా ర్టీసెల్ ఎస్.ఎం.ఖాద్రీ బాషా మరియు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యతో..ఏదైనా సాధించవచ్చు..!

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్



**హోళగుంద, డిసెంబరు 22, ప్రభాతవార్త :** విద్యతో..ఏదైనా సాధించవచ్చని..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో కన్నడ, తెలుగు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించే ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు మహేంద్రలు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమూల మార్పులు చోటు చేసుకుని విద్యార్థుల రూపురేఖలతో పాటు వారిలో నైపుణ్యం వెలికితీసేందుకు ట్యాబ్‌లు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఈ ట్యాబ్‌లు ఎంతో దోహదపడతాయన్నారు. అన్ని సామాజిక వర్గాలు సమన్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో ఏ సిఎం చేయని అభివృద్ధి మన సిఎం జగన్ చేశారన్నారు. నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దారన్నారు. ప్రధానోపాధ్యాయులు శేషాద్రి మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1-8వ తరగతి వరకు విద్యాభోదన జరుగుతుందని ప్రస్తుతం 1-5వ తరగతి వరకు 185మంది విద్యార్థులు, 6-8వ తరగతి వరకు 138మంది విద్యార్థులు ఉన్నారన్నారు. మొత్తం 323మంది విద్యార్థులు కన్నడ మీడియం చదువుతున్నారన్నారు. గత ఆరేళ్ల నుండి 8వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 9వ తరగతి చదవకుండ మధ్యలోనే మానేసి పొలానికి, కూలీ పనులకు వెళ్తున్నారని ఎందుకంటే మన గ్రామం నుండి జిల్లా పరిషత్ పాఠశాలకు సుమారు 12నుండి 15కి.మీలు పోవాల్సి ఉందని బస్సు సౌకర్యం లేనందున విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని గుమ్మనూరు ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోనే 9వ తరగతి కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1,2 జగన్నాథం, సత్యనారాయణ, హెచ్‌ఎంలు సుజాత, శేషాద్రి, సింగిల్ విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున, నాయకులు లక్ష్మీకాంత్, మేలిగిరి, జయప్ప, నాగప్ప, ఎంపిటిసి మల్లికార్జున, యువ నాయకులు మౌనేష్, గిరి, ఉదయ్, జిలాని, రామలింగయ్య, శ్రీధర్, కిష్టప్ప, బంగారి, పాఠశాల కమిటీ చైర్మన్ భీమలింగప్ప, మాజీ సర్పంచ్ నాగప్ప, వైసిపి యువ నాయకులు తిమ్మప్ప, వెంకటేష్, గాదిలింగప్ప, మారెప్ప, హుసేన్‌పీరా, లక్ష్మీకాంత్‌రెడ్డి, తిమ్మారెడ్డి, హాల్వి శ్రీనివాస్‌రెడ్డి, వాలంటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**ఆదోనిలీగల్, డిసెంబర్22, ప్రభాతవార్త;** ఆదోనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ గణిత దినోత్సవ వేడుకలకు కళాశాల ప్రిన్సిపల్ సంజన అధ్యక్షతన నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపల్, అధ్యాపకులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీసీ రెండో సంవత్సరం విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామానుజన్ గురించి ఆయన బాల్యం, విద్యాభ్యాసం, ఆయన సాధించిన గణిత శాస్త్రజ్ఞులు చేత గుర్తింపు అన్ని విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంతశ్రేణులు, అభిరామ భిన్నాలు, గణిత విభాగాల్ల రామానుజన్ కృషి అమోఘమని ప్రిన్సిపాల్ తెలియజేశారు. గణితంలో రామానుజన్ 3900 ఫలితాలు రాబట్టాడని తెలిపారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు శివయ్య, ఈరన్న, శాంతి స్వరూప్, రంగన్న, తెలుగుబాబు, బడేసాహెబ్, సూరిబాబు, శ్రీనివాసులు, రాజేశ్వరి, కాంతమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రీధర్, కీర్తి, మహ్మద్‌బాషా, శ్రీనివాసులు, సాదిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణిత దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సంజనకుమరియు గణిత శాస్త్ర అధ్యాపకులు శివయ్యకు ఎంపీసీ విద్యార్థులు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.